epaper : tmedia.net.in
GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : సోమవారం - సెప్టెంబర్ 11- 2023 - పేజీలు - 3

## నవంబరులో జీ-20
### -వర్చువల్ సమావేశం : మోడీ



**టి మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ :** భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ-20 శిఖరాగ్ర సదస్సు ఆదివారం ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ కీలక సూచన చేశారు. ప్రస్తుత సదస్సులో చేసిన సిఫార్సులు, తీర్మానాలను అంచనా వేయడానికి నవంబరు చివర్లో వర్చువల్ సమావేశం నిర్వహించాలని ఆయన సదస్సులో పాల్గొన్న దేశాధినేతలకు సూచించారు. నవంబరు 30 వరకు జీ-20కి భారత నాయకత్వమే కొనసాగుతుందనే విషయాన్ని ప్రస్తావించారు. బృంద అధ్యక్ష హోదాలో మరో రెండు నెలలు ఉండటం వల్ల మరిన్ని కార్యకలాపాలు పూర్తి చేయొచ్చని ఆయన అభిలషించారు. 'గత రెండు రోజుల్లో మీరు మీ అభిప్రాయాలను వెల్లడించారు. సూచనలు, అనేక ప్రతిపాదనలు అందించారు. వాటిని నిశితంగా పరిశీలించడం, వేగవంతం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నామని' మోడీ పేర్కొన్నారు.

## మొరాకోలో 2,012కు చేరిన మృతుల సంఖ్య
### 1404 మందికి తీవ్ర గాయాలు



**టి మీడియా, సెప్టెంబర్ 10,మొరాకో :** మొరాకోలో శనివారం వచ్చిన తీవ్ర భూకంపంలో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కూలిపోయిన నిర్మాణాల శకలాలను వెలికి తీసేకొద్దీ మృతదేహాలు వెలుగు చూస్తున్నాయి. ఆదివారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 2,012కు చేరింది. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నారు. ఓ ఫ్రెంచివాసిని తాజాగా గుర్తించారు. మరో 1404 మంది తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి 11.11 గంటల సమయంలో సంభవించిన ఈ భూకంపం మారకేష్ దాని చుట్టుపక్కల 5 ప్రావిన్సులను భయకంపితులను చేసింది. హై అట్లాస్ పర్వతాల వద్ద ప్రాణనష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ మసీదు కటూబియాకు తీవ్రనష్టం వాటిల్లింది.మూడు రోజులపాటు సంతాపదినాలుగా ప్రకటిస్తూ కింగ్ మహమ్మద్-6 నిర్ణయం తీసుకొన్నారు. బాధితులకు ఆహారం, పునరావాసం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వరుసగా రెండో రోజు కూడా ప్రజలు అర్ధరాత్రి వీధుల్లోనే గడిపారు. శిథిల భవనాల నుంచి వీలైనన్ని నిత్యావసరాలను ప్రజలు తమతోపాటు తెచ్చుకొన్నారు. మరో వైపు మారకేష్ ఎయిర్ పోర్టు ప్రయాణికులతో నిండిపోయింది. దేశాన్ని వీడి వెళ్లే యాత్రికులు ఎక్కువగా ఉన్నారు. వారంతా నేలపైనే పడుకొన్నారు. విమాన ప్రయాణాల్లో ఎటువంటి మార్పులు లేవు. మరోవైపు ప్రజలకు సాయం చేసేందుకు మొరాకో సాకర్ జట్టు ముందుకొచ్చింది. ఈ జట్టు సభ్యులు క్షతగాత్రుల కోసం రక్తదానం చేశారు.

## తెలంగాణలో మరో ఐదురోజులు వర్ష సూచన..

టి మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్:: తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సూచనలున్నాయని, మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని అంచనా వేసింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. సోమవారం నుంచి బుధవారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. గురువారం నుంచి శుక్రవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు అక్కడక్కడ భారీ వర్షాలుపడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ముగిసిన జీ20 సదస్సు
### తదుపరి అధ్యక్ష బాధ్యతలు బ్రెజిల్



**టి మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** భారత అధ్యక్షతన జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సు ముగిసింది. గ్రూపు తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ద సల్వాకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అప్పగించారు. ఈ మేరకు అధికారికంగా చిన్న సుత్తి వంటి గవెల్‌ను ఆయన చేతికి అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలను ప్రధాని మోడీ ప్రకటించారు.'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు'కు సంబంధించి విజన్‌పై చేస్తోన్న కఅషికి జీ20 ఓ వేదికగా మారడంతో నాకెంతో సంతఅప్తి లభించింది' అని సదస్సు ముగింపు సందర్భంగా ప్రధాని మోడీ పేర్కొన్నారు. పలు కీలక అంశాలపై కూడా జీ20 బఅందం చర్చించిందన్నారు. దీంతో పాటు ఐక్య రాజ్య సమితిలో చేపట్టాల్సిన సంస్కరణలపైనా ఆయన మాట్లాడారు.ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమని భారత ప్రధాని ఉద్ఘాటించారు. 51 దేశాలతో ఐక్యరాజ్య సమితి ఏర్పడిన సమయంలో పరిస్థితులు వేరన్న ఆయన.. ప్రస్తుతం సభ్యదేశాల సంఖ్య 200కు చేరువైన విషయాన్ని గుర్తుచేశారు. ఇక సామాజిక భద్రత, ద్రవ్య, ఆర్థిక స్థిరత్వం వంటి వాటికి తోడు ఈసారి క్రిప్టో కరెన్సీ కొత్త అంశంగా తోడైందన్నారు. క్రిప్టోను నియంత్రించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.



## 17న జాతీయ సమైక్యతా దినోత్సవం
### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్:** సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ పెద్ద 17న ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించాలని, పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ స్వయంగా హైదరాబాద్ నగరంలో జరిగే వేడుకల్లో పాల్గంటారని, ప్రభుత్వమే పెద్ద ఎత్తున ప్రతి జిల్లా కేంద్రాలలో నిర్వహించే సంబరాలకు మంత్రులు పాల్గని జాతీయ జెండాను ఎగురవేస్తారన్నారు.రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ వైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కఅషి చేసిన మహౌజ్వల సందర్భం అందరికీ గుర్తుంటుందన్నారు.తెలంగాణ జీవనాడిని కలుషితం చేయాలని చూస్తున్న విచ్ఛిన్నకర శక్తుల కుటిల యత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.



## చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్
### ఏసీబీ కోర్టు తీర్పు
### రాజమండ్రి సెంట్రల్ జైలుకు

**టి మీడియా, సెప్టెంబర్ 10,అమరావతి :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏసీబీ కోర్టులో వాడీవేడిగా కొనసాగిన వాదనలు ముగిశాయి. ఎట్టకేలకకు ఏసీబీ కోర్టు ఆదివారం సాయంత్రం కోర్టు తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు ఏసీబీ కోర్టులో 14 రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ నెల 22 వరకు రిమాండ్ విదిస్తూ తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించాలని తీర్పు వెలువడింది. అయితే ఈ రిమాండ్ ను చంద్రబాబునాయుడు హౌస్ అరెస్ట్ గా ప్రకటించాలని చంద్రబాబునాయుడు తరుపు న్యాయవాదులు పేర్కొన్నారు. రేపు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేయనున్నట్లు చంద్రబాబునాయుడు తరుపు న్యాయవాదులు తెలిపారు.

### చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ
## విదేశాల్లో ఎన్ఆర్ఐల ఆందోళనలు



**టి మీడియా, సెప్టెంబర్ 10,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుపై విదేశాల్లోనూ నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ... లండన్‌లో సిఎం జగన్ బస చేసిన హోటల్ వద్ద ఎన్ఆర్ఐ లు ప్లకార్డులను చేతపట్టి నిరసన చేపట్టారు. " మంచోడు జైల్లో.. పిచ్చోడు లండన్ " లో.. అంటూ నినదించారు. " అరెస్టును ఖండిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం " అంటూ నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు ... ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లోనూ ఎన్ఆర్ఐ టిడిపి నిరసన చేపట్టింది. ' మంచోడు జైల్లో.. పిచ్చోడు లండన్ ' 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. బ్రిటన్ పార్లమెంట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం దగ్గర ఎన్ఆర్ఐ టిడిపి లీడర్లు స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నెదర్లాండ్స్ తో పాటు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో టిడిపి ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది.

### రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి
## నివాళులర్పించిన జీ-20 దేశాల నేతలు



**టి మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** జీ-20 నేతలు జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. జీ20 రోజురోజు సమావేశానికి ముందు ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కి వెళ్లిన నేతలు మహాత్ముని సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా గాంధీజీకి పుష్పాంజలి ఘటించారు. 'శాంతి గోడ'పై సంతకాలు చేశారు. అంతకుముందు ఒక్కక్కరుగా రాజ్‌ఘాట్‌కు చేరుకున్న నేతలకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. రాజ్‌ఘాట్ విశేషాలను వారికి వివరించారు. మహాత్మునికి అంజలి ఘటించిన వారిలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, యూకే ప్రధాని రిషి సునాక్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, ఐరాస సక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, చైనా ప్రధాని లీ కియాంగ్ ప్రీమియర్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, సింగపూర్ ప్రధాని లీ సియన్ లూంగ్, నెదర్లాండ్స్ పీఎం మార్క్ రుట్టే, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా అల్-సిసి, ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు, అర్జెంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్, స్పెయిన్ వైస్ ప్రెసిడెంట్ నాడియా క్వాలినో తదితరులు ఉన్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు వియత్నాం బయలుదేరారు.





## సృష్టికి ప్రతిసృష్టి చేసే వాళ్లు విశ్వకర్మలు
### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాతికి శిల్పాన్ని చేసి రూపం ఇచ్చి దేవున్ని చేస్తారు. రైతుకు, వ్యవసాయానికి అవసరమైన నాగలి, కర్రు, గొర్రు, మేడితోక చేసేది విశ్వబ్రాహ్మణులు.పిల్లలకు తొట్టెల దగ్గర నుండి మనిషి అంతిమ సంస్కారాలకు అవసరమైన వాటికి సహకరించేది విశ్వకర్మలు. కాలక్రమంలో నాగరికత మార్పులో అనేక వృత్తులు రూపాంతరం చెందుతాయి. ఈ పరిస్థితుల్లో విశ్వకర్మలు కూడా ఇతర రంగాలలో అద్భుతంగా రాణిస్తున్నారు.


తెలంగాణ కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం పాటుపడ్డారు. ఆయన జ్ఞాపకార్థం వనపర్తి పార్టీ కార్యాలయం పక్కన ఆయన పేరిట పార్క్ ను, అందులో విగ్రహం ఏర్పాటు చేశాం. త్వరలోనే దాని ప్రారంభోత్సవం ఉంటుంది విశ్వకర్మలు అందరూ ఆ కార్యక్రమానికి హాజరు కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, విశ్వబ్రాహ్మణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రఘు అన్న చేయూత
### -50 కేజీ ల రైస్ పంపిణీ

**టి మీడియా, సెప్టెంబర్ 10, మఠంపల్లి:**హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ (మాలపల్లి) కాలనీకి చెందిన కామళ్ల నర్సయ్య గతవారం చనిపోవడం జరిగినది. ఇట్టి విషయం తెలుసుకున్న మఠంపల్లి ఓజో ఫౌండేషన్ ఇంచార్జి వల్లపు దాసు రామంజి గౌడ్ ఆ ఇంటి దగ్గరకు వెళ్లి అతనికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఆ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ చేయూత ద్వారా 50 కేజీల రైస్ బ్యాగ్ ను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పిల్లుట్ల రఘు అన్న చేయూత ద్వారా ప్రతి కుటుంబానికి అండగా ఉంటారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో...
## ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి



**టి మీడియా, సెప్టెంబర్ 10,రంగారెడ్డి:**చేవెళ్ల మండలం, ఆలూరు స్టేజి వద్ద హైదరాబాద్,బీజాపూర్ రహదారిపై ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది.కారు చెట్టును ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివిధ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులని సమాచారం.ప్రదీప్, సోనీలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు విద్యార్థులు ఆర్య, క్రాంతిలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన విద్యార్థులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం వారిని నగరంలోని మరో ఆసుపత్రి తరలించారు. శనివారం హైదరాబాద్ నుంచి వికారాబాద్ జిల్లా అనంతగిరిగుట్టకు వెళ్లి ఆదివారం ఉదయం తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వీరందరూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుగా తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# ప్రతి గ్రామానికి సాగునీరు అందించిన కేసీఆర్

## ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మా గ్రామానికి సాగునీరు తెచ్చిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వెంటే మేమంతా ఉంటాం అంటూ కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పార్టీలో ఎమ్మెల్యే ఆల సమక్షంలో భారీగా చేరారు. మూసాపేట మండలం నిజాలపూర్ గ్రామస్థులు నిజాలపూర్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ కి చెందిన వెంకట్రామిరెడ్డి, ఎండి మహమ్మద్, వెంకీగారి రాములు,బిజెపి పార్టీ కి చెందిన గొల్ల కృష్ణ ,పాశం యాదగిరి,గొల్ల శంకర్, బిమయ్యా గౌడ్, కుర్మయ్య తో పాటు 100 మంది కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కారు గుర్తు పార్టీలో చేరారు. అందరం ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అని అందరం ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.మూసాపేట నిజాలపూర్ దగ్గర పెద్ద వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ దగ్గర కాంగ్రెస్ బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఒకప్పుడు ఎడారిగా ఉన్న నిజాలపూర్ వాగు చెక్ డ్యామ్ ల నిర్మాణంతో సస్య శామలంగా మారిందని వ్యవసాయ సాగు విపరీతంగా పెరిగిందని,బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృషితో జరుగుతున్న అభివృద్ధి కి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు వారు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వాతావరణం ప్రారంభం అయిందని మీ మూసాపేట మండలం పెద్ద ఎత్తున మెజార్టీ ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంట్లో ఏదొక విదంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. లబ్దిపొందుతున్న ప్రతి ఒక్కరు కేసీఆర్ వెంట ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట వారోత్సవాలు

**-అమరవీరులకు నివాళు లు**

**-సిపిఐ మండల కార్యదర్శి**

**యంగల ఆనందరావు**



**టీ మీడియా,సెప్టెంబర్ 10,బోనకల్లు:** సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు.అదివారం మండలం లోని రాపల్లి గ్రామంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం.తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితమే నిజాం రాజ్యం అంతమైందనన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో బోనకల్ మండలానికి ప్రత్యేకమైన స్థానముందన్నారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్దం కావావలని ఆయన కోరారు.నాటి త్యాగాలను నేటి తారాలకు తెలియజేసేందుకు 11 వ తేదీని నుండి 17వ తేదీ వరకు సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు వారోత్సవాలను రాపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల సత్యనారాయణ స్థూపం వద్ద ప్రారంభ సూచికంగా నివాళులర్పించి ప్రారంభ సభను నిర్వహించున్నట్లు తెలిపారు.ఈ ప్రారంభ సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు.12న బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొంగర అప్పయ్య వద్ద, 13న మోటమర్రి గ్రామంలో చల్లపల్లి జమీందారీ భూములకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొన్న అమరజీవి మరీదు హన్మంతు స్థూపం వద్ద, 14న చిరునోముల తామ్రపత్ర గ్రహీత తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య స్థూపం వద్ద,15న గోవిందాపురం(ఎల్) 1953లో ఫిబ్రవరి 10న ఒకే చీతిపైన 7 గురిని సజీవ దహనం చేసిన స్మారక స్థూపం,తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ్మారపు గోవిందు స్థూపం వద్ద, 16న ఆళ్లపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మంద అచ్చయ్య, యల్లగందుల రామచందు,బుంగ వీరయ్య స్మారక స్థూపాల వద్ద నివాళు లర్పించి, ముగింపు బహిరంగ సభను నిర్వహించినున్నట్లు తెలిపారు.ఈ ముగింపు బహిరంగ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు.ఈ తెలంగాణ సాయుధ వారోత్సవాలలో పెద్ద ఎత్తున్న పార్టీ శ్రేణులు,సానుభూతి పరులు పాల్గొన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, ఏనుగు రామకృష్ణ,వేణు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్స్ ప్రైమ్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

### ప్రారంభించిన ఎమ్మెల్యే.

టి మీడియా,సెప్టెంబర్ 10, బాలాజీ నగర్: హుజర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం కోదాడ లోని బాలజీనాగర్ లో నిర్వహిస్తున్న టీచర్స్ ప్రైమ్ లీగ్ క్రికెట్ టోర్నమేట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధి గా హాజరు అయి టోర్నమెంట్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొంటున్న జట్లను ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.. నిత్యా జీవితంలో దైనందిన వృత్తి వ్యాపకలలో ప్రొఫెషనల్ లైఫ్ లోనుండి ఒత్తిడి ని జయించి మరింత లక్ష్యాలు సాధించాలన్న సేవ చేయాలని మధ్య మధ్యలో ఇలాంటి క్రీడలలో పాల్గొని శారీరక మనిసిక ఉల్లాసాన్ని పొంది రిఫ్రెష్ కావాలని..ఇలాంటి వైవిధ్యం తో రిఫ్రెష్ అవుతూ ప్రొఫెషల్ లైఫ్ లో అత్యున్నత స్థాయి లక్ష్యాలు సాదించవచ్చునని తెలియజేస్తూ.. పాల్గొంటున్న ప్రతి జట్టుకు మరియు క్రీడకరునికి అభినందనలు తెలియజేశారు.



## ప్రతి పౌరుడు దేశభక్తి అలవర్చుకోవాలి :అనుజ్ఞ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 10, ఖిల్లా ఘనపురం: మండలం అప్పరెడ్డి పల్లి గ్రామములో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మేరే మట్టి మేరా దేశ్ కార్యక్రమములో భాగంగా దేశవ్యాప్తంగా 15 తేదీ వరకు నిర్వహిస్తున్న అమృత్ కలిశా యాత్రలో అప్పరెడ్డి పల్లి గ్రామములో ప్రతి ఇంటి నుంచి మన మట్టిని సేకరించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజేవైఎం వనపర్తి జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డిగారు మాట్లాడుతు దేశ రాజధాని ఢిల్లీలో అమరవీరుల స్థూపం దగ్గర 75 వేళా మొక్కలు పెట్టె కార్యక్రమములో దేశంలో ఉన్న 75 వేల గ్రామపంచాయితీలా నుంచి మట్టిని సేకరించి 75 వేల మొక్కలు పెంచే క్రమములో మనం కూడా పాల్గొని దేశభక్తిని చాటుకోవలని వారు తెలిపారు ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబూ గౌడ్ ప్రధానకార్యదర్శులు ఆంజనేయులు శివ శంకర్ ఆశన్న ఈధమ్మ సత్యనారాయణ గోపాల్ పురుషోత్తం బూత్ అధ్యక్షులు కేశవులు రాములు మహేందర్ పాల్గొన్నారు



## ముత్యాలమ్మను దర్శించుకున్న ఎంపీ ఉత్తమ్

టి మీడియా, సెప్టెంబర్ 10, హుజూర్ నగర్:పట్టణంలో మూడు రోజుల పాటు జరిగే ముత్యాలమ్మ జాతరకు హాజరై అమ్మవారి ఆశీస్సుల కోసం నల్లగొండ పార్లమెంటు సభ్యుడు ఎన్. ఉత్తమ కుమార్ రెడ్డి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూహుజూర్ నగర్ ప్రాంత ప్రజలందరూ సుఖంగా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని, పండిన పంటలకు మంచి ధర రావాలని అమ్మవారిని ప్రార్థించారు.గతంలో ముత్యాలమ్మ అమ్మవారి గుడికి సిమెంట్ రోడ్లు వేసిన విషయం గుర్తు చేస్తూ, కొద్ది కాలంలో మరో 10 లక్షలు ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## భూమికోసం భుక్తి కోసం పోరాడిన -వీర వనిత చాకలి ఐలమ్మ: మంత్రి గంగుల



**టీ మీడియా, సెప్టెంబర్ 10, కరీంనగర్:** భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ పీడన నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టిప్లెక్స్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి మంత్రి ఘనంగా నివాలులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని. ఐలమ్మ చూపిన తెగువ సామాజికంగా దిగువ ఉన్న జనానికి ప్రేరణ, స్ఫూర్తినిచ్చిందని, సాయుధ ఉధ్యమ సమయంలో ఐలమ్మచూపినధైర్యసాహసాలు ఎనలేనివని గుర్తుచేశారు. తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అనికొనియాడారు.తెలంగాణపోరాటయోధులన ంతెలంగాణరాష్ట్రప్రభుత్వం సమున్నతరీతిలో స్మరించుకుంటుందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## తెలంగాణ వీరనారి ఐలమ్మ రజక వజ్రాల రమేష్



తెలంగాణ వీరనారి, ఉద్యమ కారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి చాకలి ఐలమ్మ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు రజక వజ్రాల రమేష్ అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది పండించిన పంటనాది. తీసుకెళ్లడానికి దొరెవ్వడు.నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ అన్నారు.

## తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీక ఐలమ్మ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాకేంద్రంలో చాకలి ఐలమ్మ వర్దంతి సంధర్భంగా ఆదివారం వారి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వీరనారి ఐలమ్మ.తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీక ఐలమ్మ.సమ్మక్క, సారక్క, రాణీ రుద్రమ, ఐలమ్మ వంటి వీర వనితలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు తెలియజేయడం మన విధి.వారి స్ఫూర్తితో ఎందరో మహిళలు తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారు అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కోళ్ల వెంకటేష్, వందేమాతరం రాజారామ్, బీచ్పల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గణపతి దేవుని ఆలయంలో అన్నదాన సత్రం భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఏదుల వద్ద నిర్మించిన పంప్ హౌస్, రిజర్వాయర్ సందర్శన సమయంలో ప్రాజెక్టు గొప్పతనాన్ని, పాలమూరు వెనుకబాటును మీడియాకు అద్భుతంగా వివరించిన ప్రణవ శ్లోకను వనపర్తిలోని తన నివాసానికి వెళ్లి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న మున్నూరు రవీందర్




**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి అసెంబ్లీ అభ్యర్థిత్వానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మున్నూరు రవీందర్ దరఖాస్తు ను రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జి సుభాష్ చందర్ జి మాజీ డిప్యూటీ మేయర్ కమిటీ సభ్యులు కి అందజేయడం జరిగింది. మున్నూరు రవీందర్ అమెరికాలో ఉన్నందువలన ఈ దరఖాస్తును రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసిన సందర్భంగా బాస్ శెట్టి శ్రీనివాసులు, బిజెపి జిల్లా కోశాధికారి కాటమోని కృష్ణ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కంది వెంకటరమణ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన పిల్లుట్ల రఘు

**టి మీడియా,సెప్టెంబర్ 10, పాలకీడు:** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్, పిల్లుట్ల రఘు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళు లుఅర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలిఐలమ్మ గడగడలాడించింది అని రఘు అన్న చెప్పడంతో పాటు ఇలాంటి మహానియుల విగ్రహం పాల కీడు మండలం కేంద్రంలో రజక సోదరుల కోసం ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందని, రాబోయే రోజుల్లో రజకులు అంత ఒక్క మాట మీద ఉండి నా లాంటి యువ నాయకుడుకి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీ అందరికీ అండగా ఉంటానని చెప్పడం జరిగింది.



## బోనాల పండుగ లో పాల్గొన్న ఎంపిపి.

**టి మీడియా,సెప్టెంబర్ 10, మేళ్ళ చెరువు:** మేళ్ళ చెరువు మండలం రామాపురం గ్రామంలో మద్దిరావమ్మ తల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వరరావు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పారిశుధ్యం పై అధికారుల నిర్లక్ష్యం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఒకటోవ వార్డ్ రెండో వార్డ్ లో మురికి కాల్వలు నిరు చెత్త చేదారం నిలిచి ఉంటుంది స్థానికులు తీవ్రంగా ఇబ్బంధులు పడుతున్నారు కాలువలో చెత్త చేదారం పెరకుపోయాయి మురికి నిరు కదలని పరిస్థితి ఏర్పడింది డ్రైనేజి లు మొత్తం పుర్కపోయింది ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో పారిశుధ్య%శీ% సమస్య తో సిజినల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ సోకే అవకాముందని వార్డ్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరుచాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు గ్రామ పంచాయతీ అధికారి కి సిబ్బందికి చేప్పిన పట్టిచుకోవడం లేదని వార్డ్ ప్రజలు వాపోతున్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** పానగల్ మండలం షాగాపూర్ గ్రామానికీ చెందిన జిల్లెల వెంకటచెంద్ర రెడ్డి కూతురి నిశ్చితార్థంలో పాల్గొని వధువరులని ఆశీర్వదించిన మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లెనరీ కమిటి చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి .ఈ కార్యక్రమములో వనపర్తి డిసిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ,శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు, వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ ,యువజన కాంగ్రెస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా సృష్టి హాస్పిటల్లో చింతకుంట గ్రామానికి చెందిన సుజాత అనే మహిళకు ఆపరేషన్ కోసం ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్లు తెలుపగా, రాత్రి 9 గంటల సమయంలో,నేస్తం ఫౌండేషన్ ని సంప్రదించారు. స్పందించిన ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ వనపర్తి ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో వాళ్ళకి రక్తం ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నేస్తం ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.




## ఆపదలో ఆర్థిక చేయూతనిస్తున్న కాంగ్రెస్ మేఘారెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మణిగిల్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలోని మంద మన్నెమ్మ హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా, మానవతా హృదయంతో స్పందించిన నియోజకవర్గ నేత మేఘారెడ్డి మంద మన్నెమ్మ కుటుంబ సభ్యులకు 5,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, రాఘవేందర్ రెడ్డి, రాఘవేంద్ర, వడ్డే వెంకటేష్, శివ యాదవ్, రాము యాదవ్, మెకానిక్ బాలపిరు, కృష్ణయ్య, రత్నయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా సృష్టి హాస్పిటల్లో చింతకుంట గ్రామానికి చెందిన సుజాత అనే మహిళకు ఆపరేషన్ కోసం ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్లు తెలుపగా, రాత్రి 9 గంటల సమయంలో,నేస్తం ఫౌండేషన్ ని సంప్రదించారు. స్పందించిన ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ వనపర్తి ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో వాళ్ళకి రక్తం ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నేస్తం ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.




## శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్

**టీ మీడియా,సెప్టెంబర్ 10,బోనకల్లు:** పెనుగంచిప్రోలు ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నటువంటి బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామం తెల్లబోయిన నాగేశ్వరావు మనవరాలి అన్న ప్రసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం పెనుగంచిప్రోలు కంటమనేని ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నటువంటి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం కొనకంచి నాగరాజు మనవరాలు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం చిన్న బీరువల్లి గ్రామంలో చెరుకు రామకృష్ణ కుమార్తె ప్రధానం కార్యక్రమానికి హాజరై వధువును ఆశీర్వదించారు.అనంతరం చెరుకు రామకృష్ణ తండ్రి ఆస్వస్థతతో ఉండడంతో వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# జీ20 సదస్సును ముగించుకొని వియత్నాం బయలుదేరిన బైడెన్

**టి మీడియా, సెప్టెంబర్ 10,ఢిల్లీ:** అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ జీ20 సదస్సును ముగించుకొని వియత్నాం బయల్దేరారు. ఆదివార ఉదయం ఆయన రాజ్‌ఘట్‌లోని మహాత్మ గాంధీ సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఆ తర్వాత విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి తన ఎయిర్ ఫోర్స్‌వన్ విమానంలో బయలుదేరి వెళ్లారు. మరో విషయం ఏంటంటే జో బైడెన్ అధికారం చేపట్టిన తర్వాత ఇండియాలో తొలిసారిగా పర్యటించారు. శుక్రవారం రోజున ఆయన తన పర్యటనలో మొదటిరోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అయితే బైడెన్ వియాత్నం ఎందుకు వెళ్లనున్నారనే విషయంపై ప్రశ్నలు వచ్చాయి. అయితే అక్కడ కూడా ఆయన ద్వైపాక్షిక సంబంధాల బలపేతంపై దృష్టి సారించనున్నారు. అలాగే ఆదివారం, సోమవారాల్లో ఆయన ఉండనున్నారు. అక్కడ జరగనున్న కార్యకలాపాల్లో కూడా ఆయన మాస్క్ ధరించే



పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా బైడెన్ కాన్వాయ్‌లో ఓ డ్రైవర్‌ను శనివారం రాత్రిపూట భద్రత బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అయితే అతడి కదలికలు అనుమానస్పదంగా కనిపించాయి. దీంతో అతడిని దళాలు ప్రశ్నించాయి. అలాగే బైడెన్ తన కాన్వయ్‌లోని కొన్ని వాహనాలు నేరుగా అమెరికా నుంచే వచ్చాయి. అలాగే మరికొన్నింటిని భారత్‌లోనే కేటాయించారు. అయితే వీటిల్లో అద్దెతు తీసుకున్న కారు కూడా ఒకటి ఉంది. మరో విషయం ఏంటంటే బైడెన్ బసచేసేటటువంటి హెూటల్.. ఐటీసీ మౌర్య వద్ద ఉండాల్సి ఉంది. అలాగే యూఏఈ పాలకుడు అయిన అల్ నహ్యన్ బస చేస్తున్న తాజ్ హెూటల్ వద్ద కూడా అది కనిపించింది. అయితే ఓ వ్యాపారవేత్తను అక్కడ డ్రాప్ చేసేందుకు తాను వచ్చినట్లు ఆ డ్రైవర్ అధికారులు వివరించాడు. అలాగే అక్కడ ఉన్నటువంటి ప్రోటోకాల్ గురించి మాత్రం తనకు తెలియదని అన్నారు. అయితే అతడ్ని కొన్ని గంటల వరకు ప్రశ్నించిన తర్వాత భద్రతా దళాలు అతడ్ని చివరికి వదిలేసి వెళ్లాయి. ఇదిలా ఉండగా ఢిల్లీలో రెండురోజు పాటు జరిగినటువంటి జీ20 సదస్సు ఆదివారం రోజున ముగిసింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ జరిగినటువంటి ప్రార్థనలతో సదస్సు ముగిసిందని ప్రధాని మోదీ అన్నారు.

జీ20 సదస్సు సదస్సు ముగిసినట్లు ప్రకటిస్తున్నానని.. వసుధైక కుటుంబానికి రోడ్‌మ్యాప్ దిశగా మనం ముందుకు సాగుతామని ఆకాంక్షిస్తున్నట్లు మోదీ తన ముగింపు ఉపన్యాసంలో చెప్పారు. ఇక చివరగా జీ20 అధ్యక్ష అధికార దండాన్ని బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా డిసిల్వాకు ప్రధాని మోదీ అందజేశారు. అయితే ఈ సదస్సులో చర్చించిన అంశాలపై సమీక్ష జరిపేందుకు ఈ ఏడాది నవంబర్ నెల చివర్లో వర్చువల్ భేటీ జరగాలని ప్రధాని మోదీ ప్రతిపాదన చేశారు. జీ20 సదస్సులో ముందుకొచ్చినటువంటి సూచనలు, అంశాలపై చర్యలు, పురోగతిని సమీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసిన రామన్న వెంకటేశ్వర్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :** బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నాంపల్లిలో వనపర్తి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రామన్న వెంకటేశ్వర్ రెడ్డి న్యాయవాది బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దరఖాస్తును జి సుభాష్ చందర్ మాజీ డిప్యూటీ మేయర్ కమిటీ మెంబర్ కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం నిత్యం నిరంతర పనిచేస్తూ 29 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్నాను 1994లో పార్టీలో చేరి అదే సంవత్సరం వనపర్తి నియోజకవర్గం పల్లె పల్లెకు బిజెపి పాదయాత్ర ద్వారా వనపర్తి అసెంబ్లీ



మొత్తం కాలినడక ద్వారా తిరగడం జరిగింది అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగింది. సకలజనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యమంలో పూర్తి బాధ్యతలు నిర్వర్తించడం వారికి మద్దతుగా ఉండడం వనపర్తి పట్టణ పలు సమస్యలపై పోరాటం చేయడం నియోజకవర్గం లో ధర్నాలు రాసారక్కల్ లో పాల్గొనడం బిజెపి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో బాధ్యతలు నెరవేర్చడం 2019లో వనపర్తి మండల జడ్పిటిసిగా పోటీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ సిద్ధాంతం కోసం కష్టపడుతూ పనిచేస్తున్నాను ప్రస్తుతం శ్రీరంగాపూర్ మండల బిజెపి ఇన్చార్జిగా వనపర్తి జిల్లా మన్ కీ బాత్ ఇంచార్జిగా కొనసాగుతున్నాను కావున పార్టీ నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తుందని నమ్మకం విశ్వాసం పూర్తిగా ఉంది. ఈ దరఖాస్తు చేసిన సందర్భంగా బాస్ శెట్టి శ్రీనివాసులు బిజెపి జిల్లా కోశాధికారి కాటమోని కృష్ణ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కంది వెంకటరమణ పాల్గొన్నారు.



## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10,హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్రంలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవంటూ ఆయన హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఊహాజనిత ప్రచారాన్నపి రైతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కృత్రిమ యూరియా కొరతను సృష్టించి, కొందరు ప్రభుత్వంపై రాజకీయంగా బురదజల్లేందుకు రాష్ట్రంలో యూరియా అందుబాటు-లో లేదని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు.ఇది అవగాహనా రాహిత్యమే కాదు, దురుద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. సంబంధిత సహకార సంఘాల మీద విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరినీ ఉపేక్షించబోమని మంత్రి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. ఇందుకు సంబంధించి శనివారం సచివాలయంలో ఎరువుల సరఫరా, నిల్వలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ వానకాలం సీజన్‌కు 9.14 లక్షల మెట్రిక్‌టన్నులయూరియాకేటాయించినట్లు- తెలిపారు. ఇప్పటి వరకు 7.78 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. మార్చి 31 నాటికి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ముందస్తు నిల్వ ఉన్నదన్నారు.మొత్తం ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అందుబాటు-లో ఉంచిన యూరియా 9.93 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న నిల్వలు 2.50 లక్షల మెట్రిక్ టన్నులని తెలిపారు. ఈ ఏడాది రుతుపవనాల ఆలస్యం మూలంగా 10 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎలాంటి ఎరువుల కొరత లేదని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 908 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 16,615 అధీకత డీలర్ల ద్వారా యూరియా సరఫరా జరుగుతున్నదని వెల్లడించారు. శుక్రవారం నాడు రాష్ట్రంలో 15,838 మెట్రిక్ టన్నుల యూరియా ఖరీదు చేయడం జరిగిందని మంత్రి సింగిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రత్యేక కమిషనర్ హన్మంతు, ఉద్యాన శాఖ సంచాలకులు హన్మంతరావు, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అదనపు సంచాలకులు విజయ్ కుమార్, సంయుక్త సంచాలకులు (ఎరువుల విభాగం) రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

- సబిరెడ్డి వెంకట్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నాంపల్లిలో వనపర్తి నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా సబి రెడ్డి వెంకట్ రెడ్డి సుభాష్ చందర్ మాజీ డిప్యూటీ మేయర్ కమిటీ సభ్యులుకి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పార్టీ లో పనిచేస్తున్నారు. అనేక ఉద్యమాల్లో పాల్గొనడం 2009లో బిజెపి పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది. పార్టీలో అసెంబ్లీ కన్వీనర్ మూడుసార్లు అసెంబ్లీ ఇన్చార్జిగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడు పర్యాయాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. సకలజనుల సమ్మెలో జేఏసీలో పాల్గొనడం జరిగింది. ఇంకా పార్టీ బాధ్యతలు చాలా చేశారు. కాబట్టి వనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా పార్టీ టికెట్ తప్పకుండా వస్తుందని పార్టీ మీద పూర్తి విశ్వాసం ఉందని తెలియజేశారు. అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, బిజెపి జిల్లా కోశాధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కంది వెంకటరమణ పాల్గొన్నారు.

## మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో**

నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ మేఘరెడ్డి క్యాంపు కార్యాలయంలో పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన 100 మంది యువకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ పాలనలో దగాపడ్డామని ఎక్కడ కూడా ఎవ్వరికీ ఎలాంటి న్యాయం జరగలేదని కేవలం బీఆర్ఎస్ నాయకులు మాత్రమే బాగుపడ్డారు తప్ప నిరుపేదలను నిరుపేదలు గానే మిగిలిపోయారని వాపోయారు. తెలంగాణ పాలనపై విసుగు చెందిన తాము నేడు మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఉంటూ పార్టీ బలోపేతానికి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, గ్రామ నాయకులు వెంకటయ్య తిరుపతిరెడ్డి, శివ, వెంకటేష్, రాములు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో వనపర్తి 5వ వార్డు ఇందిరా కాలనీ నుండి నూతన ఓటర్లు, వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరిన 120 మంది యువకులు పెబ్బేరు మున్సిపాలిటీ నుండి గుంద్రాతి నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో 200 శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల, గోపాల్ పేట మండలం చాకలి పల్లి నుండి బీఆర్ఎస్ లో 150 మంది చేరిక కండువాలు



కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం.కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అగ్రస్థానం.పదేళ్లలో తెలంగాణ వ్యవసాయ రంగ స్వరూపం మారిపోయింది.అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి.సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్. అభివృద్ధి కొనసాగాలంటే, అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుంది. తెలంగాణ పథకాలు దేశంలోని ఏ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవు.కేసీఆర్ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని దేశంలోని వివిధ రాష్ట్రాలలో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పనిచేసే ప్రభుత్వానికి చేయూత నివ్వండి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి అయిలమ్మ నివాళి అర్పించిన ఎమ్మెల్యే.

**టి మీడియా, సెప్టెంబర్ 10, చింతల పాలెం:**

హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురం గ్రామము లో ఏర్పాటు చేసిన చాకలి అయిలమ్మ వర్ధంతి సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాకలి అయిలమ్మ తెలంగాణ వీరనారి...దొరల దేశముక్ ల అన్యాయాలను అరాచకాలను ఎదిరించి నిలబడి పోరాడిన వీరనారి,నేటి తెలంగాణ మహిళలోకని స్ఫురి గా నిలిచిందని..చాకలి అయిలమ్మ కి జోహార్లు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రజాప్రతినిధులు,నాయకులు,పెద్దలు, కార్యకర్తలు,.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**టీ మీడియా సెప్టెంబర్ 10 ఖిల్లా ఘనపురం:**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ చారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఉరుములతో భారీ వర్షం

**టీ మీడియా, సెప్టెంబర్ 10, హైదరాబాద్**

లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తున్నది. జూబ్లీహిల్స్, బంజారాహిల్, సోమాజిగూడ, అమీర్‌పేట, సనత్‌నగర్, సికింద్రాబాద్, బేగంపేట, చిలగూడ, బోయినపల్లి, అడ్డగుట్ట, ప్యారడైజ్, ప్యాట్నీ ప్రాంతాల్లో భారీ వర్షం పడుతున్నది. తార్నాక, నాచారం, ఉప్పల్, మేడిపల్లి, నాంపల్లి, ఆబిడ్స్, కోఠి, అఫ్జల్‌గంజ్, ఖైరతాబాద్, అంబర్‌పేట, నల్లకుంట, కాచిగూడ, గోషామహల్, మలక్‌పేట, చాదర్‌ఘాట్ వాన కురుస్తున్నది.దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, నార్సింగ్, అత్తాపూర్, గచ్చిబౌలి, హఫీజ్‌గూడ, కూకట్‌పల్లి, బీరంగూడ, చందానానగర్ నుంచి కొండాపూర్‌తో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తున్నది. వర్షం కారణంగా రోడ్లపై వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. మరో వైపు రాగల ఒకటి, రెండుగంటల్లో మరికొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# చంద్రబాబును టార్చర్ పెట్టారు

- మీ సంగతి తేలుస్తాం
- వైసిపికి పవన్ వార్నింగ్

**టీ మీడియా, సెప్టెంబర్ 10, విజయవాడ :**



టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన తర్వాత జనసేనాని పవన్ కల్యాణ్ స్పందించారు. దేశంలో జీ20 సమావేశాలు జరుగుతున్న సమయంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ నీచమైన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత కీలకమైన సమ్మిట్ జరుగుతున్న సమయంలో ఈ వ్యక్తి జగన్ మొత్తం నాశనం చేశారని చెప్పారు. జగన్ కోసం కేంద్రం ఎంతో చేస్తే కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ20ని జగన్ చంపేశారని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారవివేకానందరెడ్డి హత్య కేసులో అన్ని వ్యవస్థలను జగన్ చంపేశాడని, వివేకాను చంపేసిన వ్యక్తి బయట తిరుగుతున్నాడని మండిపడ్డారు. ఎంతో ప్రజాదరణ ఉన్న తనను, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును రోడ్ల మీద తిరగనీయకుండా ఆపేస్తున్నారంటే ఈ విషయంపై రాష్ట్ర ప్రజలంతా ఆలోచించాలని చెప్పారు. రాష్ట్ర పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం మార్చేసిందని మండిపడ్డారు. మద్యపాన నిషేధం చేస్తానన్న జగన్ అదే మద్యాన్ని వ్యాపారంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు.కోర్టులు ఎక్కడ పని చేస్తున్నాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ వాళ్ల యుద్ధం కోరుకుంటున్నారని మేము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. నువ్వు మర్డర్లు చేసి, దారి దోపిడీలు చేసిన వారిని కాపాడుతూ, ఇసుకను దోచేస్తున్న వారికి అండగా ఉన్న నీకు మేము భయపడమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీరు చేస్తున్న అక్రమ వ్యాపారాల వల్ల రాష్ట్రంలో ఎంతో పొల్యూషన్ వస్తోందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నాడని విమర్శించారు. చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని రాష్ట్ర ప్రజలు వీటి గురించి ఆలోచించాలని చెప్పారు. పనికిమాలిన ప్రభుత్వం గురించి మాట్లాడటం ప్రజాస్వామ్యంలో అందరికీ ఉన్న హక్కు అని అన్నారు. మనకు ఓటు శాతం చాలా బలంగా పెరిగిందని, ఎంత శాతం పెరిగిందనేదాని గురించి ఇప్పుడు మాట్లాడనని చెప్పారు. రాష్ట్రంలో అందరికీ పిరికితనం ఆవహించిందని అసహనం వ్యక్తం చేశారు. ఎంతకాలం పిరికిగా బతుకుతామని ప్రశ్నించారు. సొంత చిన్నాన్నను చంపిన చరిత్ర వీరిదని మండిపడ్డారు.తాను బతికి ఉన్నంత కాలం రాష్ట్రం కోసం పోరాడుతూనే ఉంటానని చెప్పారు. చంద్రబాబుకు తాను పూర్తి మద్దతును ప్రకటిస్తున్నానని అన్నారు. చంద్రబాబుని టార్చర్ పెట్టారని మిమ్మల్ని నేను వదులుతానని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రేపటి నుంచి మేమేందో మీకు చూపిస్తామని హెచ్చరించారు.

## విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నతూడి మేఘారెడ్డి

**టీ మీడియా, సెప్టెంబరు 10, వనపర్తి బ్యూరో :** పెద్దమందడి మండలం అమ్మపల్లి తాండ శివలింగ ప్రతిష్ట, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ట, నాభిశీల ప్రతిష్టలో భాగంగా వనపర్తి నియోజకవర్గ నేత మేఘ రెడ్డి . దాన్యాధివాసము, రత్నాదివాసము, పంచామృతాభివాసము చేసి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు చేసిన అనంతరం వారికి తాండవాసులు శాలువాతో సన్మానించారు మహిళలు అందరూ కలిసి పెద్ద ఎత్తున రాఖీలు కట్టి ఆశీర్వదించారు. అనంతరం తాండవాసులు మేగారెడ్డి తో మాట్లాడుతూ మీరు దేవాలయానికి ఆర్థికంగా పెద్ద ఎత్తున సహకరించినందుకు గుడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయగలిగాము అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అమ్మపల్లి సర్పంచ్ రమేష్ , వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి సర్పంచ్ వెంకట స్వామి, గట్ల ఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్ , సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి, మాజీ



సింగిల్ విండో అధ్యక్షులు ఐ సత్య రెడ్డి,వార్డు సభ్యులు మన్నెమ్మ , రాముల నాయక్, బాల్య నాయక్, ఊదే నాయక్, లక్ష్మణ్ నాయక్, శివ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, సుదర్శన్, తిరుపతయ్య, వివిధ గ్రామాల నాయకులు , తాండవాసులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న స్వామి ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ

**టి మీడియా, సెప్టెంబర్ 10,వేములవాడ :**



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణమాస శోభ సంతరించుకుంది. శ్రావణమాసం ముగియడానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. ఆదివారం రాజరాజేశ్వర స్వామిని 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు.కోడే మొక్కులు, అభిషేకం, కళ్యాణం,కుంకుమపూజ తదితర ప్రత్యేకపూజా కార్యక్రమంలో భక్తులుపెద్దసంఖ్యలో భక్తిశ్రద్ధలతోపాల్గొన్నారు. స్వామివారిఆలయంలో ఉన్నదర్గానుసైతంభక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల్లో శ్రావణమాసం ముగియడంతో స్వామివారి సన్నిధికి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.ఆదివారం స్వామివారిని దర్శించుకున్న భక్తుల ద్వారా, వివిధ మొక్కులు, ఆర్జిత సేవల ద్వారా సుమారు 30 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇన్చార్జి ఈఓ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# బీపీ,షుగర్ వైద్య శిబిరం విజయవంతం



- మేఘ శ్రీ హాస్పిటల్స్ వైద్యులు
- టి పవన్ కుమార్,సాయికుమార్

**టీ మీడియా,సెప్టెంబర్ 10,బోనకల్లు:**

వత్సవాయి మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్ లో సీయోను పెంతెకోస్తు సహవాసము సౌజన్యంతో బీపీ,షుగర్ ప్రత్యేక క్యాంప్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మేఘ శ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్,సాయి కుమార్ లు మాట్లాడుతూ ప్రస్తుత కాలం లో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యల తో బాధ పడుతున్నారన్నారు. మనం తీసుకునే ఆహారం,పాటించే జీవన శైలి ఇలా కారణం ఏదైనా రకరకాల జబ్బుల బారిన పడుతున్నారన్నారు. వాటి లో బీపీ, షుగర్ లు చాప కింద నీరు లా దేశం లో పాకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వయసు తో సంబంధం లేకుండా అందరూ బీపీ షుగర్ సమస్యల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక సేవా దృక్పధంతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని నిర్వహిస్తున్నామని, ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. సీయోను పెంతేకొస్తు సహవాసము సౌజన్యంతో ప్రతి నెలరెండవ ఆదివారం ఈప్రత్యేకవైద్య క్యాంప్నురూ పొందించి,నిర్వహించడం సంతోషకర మన్నారు. బీపీ,షుగర్ వ్యాధులతో బాధపడుతు న్నవారు వైద్యకోసం విజయవాడ, ఇతరత్ర ఎ పట్టణాలకు వెళ్లి వైద్యంకోసంగంటలతరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా, ఈప్రత్యేక క్యాంపు ఎంతగానోఉపయోగపడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పరీక్షించి నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 కే నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

వీటితో ఇతర వ్యాధులకు సంబందించిన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ క్యాంపు నిర్వహించడంలో సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి సీయోను పెంతుకోస్తు సహవాసము,బిషప్ బి రాజారత్నం కు వైద్యులు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు కుప్పల నిఖిల్ మాగి ముఖేష్ సాధనపల్లి అమర్నాథ్ క్యాంపు సహాయకులు యంగల గిరి,ఎం ఇవాంజెలిన్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ రక్తదానం అధ్వర్యంలో

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి సృష్టి హాస్పిటల్ నందు కొత్తకోట మండలానికి చెందిన రాధిక అనే మహిళా కు డెలివరీ కోసం ఓ నెగిటివ్ రక్తం అవసరం అని డాక్టర్స్ తెలుపగా వారి కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని సంప్రదించగా వెంటనే స్పందించగా ఫౌండేషన్ స్టేట్ ఇంచార్జ్ నవీన్ గోబ్బురు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శేఖర్ యాదవ్ కి సమాచారం ఇవ్వగా వారు ఎంతో అరుదుగా లభించే రక్తం ఓ నెగటివ్ రక్తాన్ని వెంటనే స్వచ్ఛందంగా న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకు లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ స్టేట్ ఇంచార్జ్ నవీన్ గోబ్బురు, ఫౌండేషన్ సభ్యులు సాయితేజ (ఎస్వి మొబైల్స్ కుటుంబ సభ్యులు, ల్యాబ్ టెక్నిషిన్ ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ విజేత లకు బహుమతులు అందచేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, సెప్టెంబర్ 10, వనపర్తి బ్యూరో :**



పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో స్వర్గీయ ఆవుల సవరమ్మ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. గోపాలపేట, వీపానగండ్ల, పెబ్బేర్, మద్దిగట్ల, ఆత్మకూర్,వనపర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి %ఎ%, జట్లు మొత్తం 8 పాల్గొన్నవి. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ గారు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరపున సహాయ, సహకారం అందిస్తామని తెలిపారు కార్యక్రమంలో నిర్వకులు. ఆవుల భాస్కర్ బెక్కరి రాము లాల్ తిరుపతి సంతోష్ రమేష్ పాల్గొన్నారు.



## సిపిఎం శాఖల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

**టీ మీడియా,సెప్టెంబర్10,బోనకల్లు:**

తూటికుంట్ల గ్రామంలో కరపత్రాల పంపిణీ ఆదివారం ఉదయం తూటికుంట్ల గ్రామంలో సిపిఎం శాఖల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై,వివిధ ప్రజా సమస్యలపై సిపిఎం విడుదల చేసిన కరపత్రాలను గ్రామ ప్రజలకు పంచుతూ ఈ నెల 14వ తారీకున బోనకల్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ప్రజా సమస్యలపై ధర్నా కార్యక్రమం ఉన్నదని ఈ ధర్నా కార్యక్రమానికి గృహలక్ష్మి, ఇళ్ల స్థలాలు,దళిత బంధు,రేషన్ కార్డులు బిసి,మైనార్టీ లోన్లు ఇంకా ఇతర సమస్యలు ఉన్నవారు హాజరుకావాలని, ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వారందరికీ అందజేయాలని,వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజా సమస్యలు సాధ్యమైనంత త్వరగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని మండల రైతు సంఘం కార్యదర్శి తుళ్లూరు రమేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం,శాఖ కార్యదర్శులు పాపినేని అప్పారావు, పాపినేని రమేష్,సొసైటీ డైరెక్టర్ దుంపల మార్తమ్మ, పాలకవర్గ సభ్యులు పనితీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయిలమ్మ వర్ధంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 10,ముత్తారం :**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో తెలంగాణ సయుధ పోరాట యోధురాలు భూమి కోసం బుక్తి కోసం పోరాటం చేసిన విరానారి చాకలి అయిలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అయిలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పిచడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి అయిలమ్మ తెలంగాణ విరానారి,, దొరల దేశ్ ముకు ల అన్యాయ ల ను అరాచకాలను ఏదిరించి నిలబడి పోరాడిన విరానారి నేటి తెలంగాణ మహిలుళ లోకనీ స్ఫూర్తి నిలిచిందని చాకలి అయిలమ్మ కి జోహార్లు తెలియజెసారు కార్యక్రమం లో మిన్నపురం రవి, గుడికందుల కుమార్, మిన్నపురం సతీష్ శంకర్, అప్పయ్య,మడక శంకర్ దస్తగిరి అంజి రమేష్ రాకేష్ లింగయ్య పాల్గొన్నారు.